https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
27 ఫిబ్రవరి 2026
సంపుటి 101
సంచిక 124
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com

## న్యాయవ్యవస్థపై ఎన్సీఈఆర్టీ కుట్ర

వివాదాస్పద పాఠ్యపుస్తకంపై నిషేధం

న్యాయవ్యవస్థ రక్తం చిందిస్తోందంటూ సీజేఐ ఆగ్రహం



## త్వరలో ఇజ్రాయెల్‌తో..
# స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం



మైత్రి మరింత బలపడిందన్న ప్రధాని మోదీ

భారత్-ఇజ్రాయెల్ మధ్య కీలక ఒప్పందాలు

27 రంగాల్లో పరస్పర సహకారానికి అంగీకారం

ఏఐ, క్వాంటం టెక్నాలజీపై కొత్త ఒప్పందం

ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలు

సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ సంఖ్యను 100కి పెంచాలని నిర్ణయం

ఉగ్రవాదంపై కలిసికట్టుగా పోరాటం: ఇరు దేశాల స్పష్టీకరణ

## రాష్ట్రంలో వంద
# తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు



పైలెట్ ప్రాజెక్టు తరహాలో నియోజకవర్గంలో ఒకటి

ప్రాథమిక నుంచి

12వ తరగతివరకు విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్

వర్సిటీలకు నిధులు అందజేతపై నివేదిక ఇవ్వాలి

విద్యా శాఖపై సమీక్షలో

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 26 తరంగాలు** : రాష్ట్రవ్యాప్తంగా 100 నియోజకవ ర్గాల్లో (హైదరాబాద్ నగరం వెలుపల) తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఈ ఏడాది నుంచి ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తరగతి గదులు, క్రీడా మైదానం, ఇతర అన్ని రకాల వసతులు, బోధనా సిబ్బంది, రవాణా సౌకర్యం కలిగి ఉన్న రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరహాలోనే ఈ వంద స్కూళ్లు ఉండాలని సీఎం సూచించారు.విద్యా శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. నాణ్యమైన విద్యకు చిరునామాగా తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలను తీర్చిది ద్దాలని, ఇందుకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల తరహాలో నిర్మించాలని సీఎం ఇంజినీర్లను ఆదేశించారువీటి నిర్మాణంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని, ఏడాదిలో క్యూర్ పరిధిలో నిర్దేశించు కున్న 12 ఇంటిగ్రేటెడ్ నూతన పాఠశాలల నిర్మాణం పూర్తి కావాలన్నారు. నగరంలోని భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లలో ఉండే అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో ఉండాలని సీఎం తెలిపారు. క్యూర్‌లో అప్‌గ్రేడ్ చేయనున్న 17 పాఠశాలలు, అదనపు గదులు, ఇతర వసతులు కల్పించనున్న 164 పాఠశాలల పనుల్లో ఎటువంటి రాజీ పడకూడదని సీఎం స్పష్టం చేశారుప్రభుత్వం ఆధ్వర్యంలో 99 రోజుల పాటు చేపట్టనున్న కార్యక్రమాల్లో వారం రోజులు విద్యా సంబంధిత అంశాలకు కేటాయించాలని సీఎం సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పాఠశాలలు, కళాశాలలను సందర్శించి అవసరమైన వసతుల కల్పన, ఇతర అంశాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారుఏఐపై ఉపాధ్యాయులు, లెక్చరర్లకు శిక్షణకృత్రిమ మేధ (ఏఐ) ప్రపంచాన్ని శాసిస్తున్న నేపథ్యంలో పాఠశాల స్థాయి నుంచి దాని బోధనకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకునేలా ఏఐపై ఉపాధ్యాయులు, లెక్చరర్లకు స్వల్పకాలిక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలన్నారు. ఏఐతో ప్రపంచ వ్యాప్తంగా వచ్చే మార్పులను తెలుసుకొని దాని ద్వారా వచ్చే అవకాశాలు మన విద్యార్థులే

వివరాలు 2లో..

## మావోయిస్టుల
# భారీ డంప్ స్వాధీనం

కుమురాడి కొండల్లో గుర్తింపు



## ప్రారంభమైన రాజ్యసభ
# ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ



## ఈడీ ఎదుట అనిల్ అంబానీ

ముంబైలోని రూ.3,716 కోట్ల ఇంటిని సీజ్ చేసిన ఈడీ



# పేదలపై ప్రతాపం..పెద్దలపై ప్రేమా?

ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమా?

మన ప్రభుత్వం వచ్చాక ఈ స్థలంలోనే మీకు ఇల్లు కట్టిస్తాం

4,000 మంది పోలీసులతో దాడి దురదృష్టకరం

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల

భూ నిర్వాసితులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ఖమ్మం, **ఫిబ్రవరి 26 తరంగాలు** : ఇందిరమ్మ రాజ్యమంటే ఇళ్లు కూలగొట్టడమేనని మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు అన్నారు. ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల భూ నిర్వాసితులను గురువారం ఆయన కలుసుకు కొని ఓదార్చారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు కేటీఆర్‌కు తమగోడును వెల్లబోసుకున్నారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు బాధితులను పరామర్శించకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారుఇళ్ల కూల్చివేతతో సంబంధంలేని ఆర్డీవోను ఆకస్మికంగా బదిలీ చేయడం ద్వారా వారి పనితీరు తెలుస్తుందన్నారు. 'మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ స్థలంలో నే మీకు ఇల్లు కట్టించి ఇస్తాం. ఈ విషయం కేసీఆర్ మీకు చెప్పి రమ్మన్నారు' అని కేటీఆర్ భూదాన్ భూముల బాధితులతో అన్నారు. జిల్లా మంత్రులు విలాసవంతమైన విల్లాలు కట్టుకునేందుకు ఒక పథకం ప్రకారం పేదల గూడు చెదరగొట్టారని అన్నారువెలుగుమట్లలో భూదాన్ భూము ల్లో ఇల్లు కూలగొట్టిన ప్రదేశాన్ని సందర్శించి బాధితుల వివరాలు ఆయన సేకరించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమా?, 4,000 మంది పోలీసులతో మీ మీద దౌర్జన్యం చేయడం దురదృష్టకరం అని ఆయన అన్నారు. మీరు ఏమీ అధైర్య పడవద్దని, మీ వివరాలన్నీ మా వద్ద ఉన్నాయని, గతంలో మీకు పట్టాలు ఇచ్చినా, ఈ ప్రభుత్వం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇళ్లను కూల్చివేయడం ఏమిటని కేటీఆర్ ప్రశ్నించారుమీకోసం మేము కొట్లాడుతామని, మీకు న్యాయం జరిగేందుకు సుప్రీం కోర్టుకైనా వెళ్తామని ఆయన చెప్పారు. ఎంత ఖర్చునా మా పార్టీ పెట్టుకుంటుందని భరోసానిచ్చారు. మరో రెండేళ్లలో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తదని అప్పుడు ఇక్కడే మీకు పక్కా ఇల్లు కట్టిస్తామని ఆయన అన్నారు. అనంతరం ఖమ్మం లోని అంబేద్కర్ భవన్‌లో బాధితుల కోసం ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికి చేరుకొని బాధితులతో మాట్లాడారు.కూలగొట్టిన ఇళ్ల కాడికి వెళ్లి చూసి వచ్చానని, ఇది తీవ్ర అన్యాయమని, మన లాయర్ అన్ని విషయాలు వివరించారని.. మీరు ఏమి భయపడవద్దని వారిని ఓదార్చారు. కుతంత్రాల కాంగ్రెస్ పార్టీ మీ అందరిని విడగొట్టేందుకు ప్రయత్నం చేస్తుందని, మీరు అందరూ కలిసికట్టుగా ఉండాలని.. మీ వెనక

వివరాలు 2లో..

# దేవాదులకు నిధులొచ్చేనా?

మిగిలిన పనులకు రూ. 4వేల కోట్లు అవసరం - త్వరలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌పైనే ఆశలన్నీ
ఇటీవల సీఎం సందర్శనతో పెరిగిన ప్రాధాన్యం



హైదరాబాద్, **ఫిబ్రవరి 26 తరంగాలు** : తెలంగాణలో గోదావరి జలాలను ఎత్తిపోతల ద్వారా ఎత్తున ప్రాం తాలకు అందిం చాలనే లక్ష్యం తో ప్రారంభమైన దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ మరోసారి చర్చల్లోకి వచ్చింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ ప్రాజెక్ట్ ఇంకా పూర్తి కాలేకపోవడం రైతుల్లో ఆవేదన కలిగిస్తోంది. ప్రతి బడ్జెట్ సమయం లో భారీ కేటాయింపుల హామీలు విని పిస్తున్నా, పనుల పురోగతి మాత్రం ఆశించి నంత వేగంగా లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.గోదావరి నీటిని వరంగల్, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి వంటి ఎత్తున జిల్లాలకు ఎత్తిపోతల ద్వారా అందించాలన్న లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంది. పలు దశలుగా నిర్మాణం కొన సాగుతుండగా, భూసేకరణ

వివరాలు 2లో..

# పాక్ ఊహల్లో బతుకుతున్నట్లుంది



: భారత్ చురకలు

**న్యూఢీల్లి ఫిబ్రవరి 26 తరంగాలు** : : అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు భారత్ మరోసారి చురకలు అంటించింది. జమ్మూకశ్మీర్ అభివృద్ధిని చూడలేదంటే పాక్ ఊహల్లో విహరిస్తూ ఉండొచ్చంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరింది. అలాగే జమ్మూక శ్మీర్ ఎప్పుడూ భారత్‌లో

వివరాలు 2లో..

# త్వరలో ఇజ్రాయెల్‌తో.. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

జెరుసలేం, ఫిబ్రవరి 26 : ఇజ్రాయెల్--భారత్ మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరనుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. అలాగే ఇజ్రాయెల్‌లో కూడా త్వరలో యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. యూపీఐ పేమెంట్స్‌తో పాటు ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. మొత్తం 27 రంగా ల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయిజెరూసలేంలో గురువారం ఇజ్రా యెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ మాట్లాడారు. రెండు దేశాల మధ్య మైత్రి మరింత బలపడిందని మోదీ అన్నారు. వ్యవసాయ రంగంలో సహకారానికి సుదీర్ఘ చరిత్ర ఉందని, దీన్ని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని నిర్ణయిం చామన్నారు. ఇజ్రాయెల్ సహకారంతో భారత్‌లో ఏర్పాటు చేసిన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ విజయవంతం కావడంతో, వాటి సంఖ్యను 100కు పెంచనున్నట్లు వెల్లడించారు.ఉగ్రవాదానికి చోటు లేదఉగ్రవాదంపై ఇరు దేశాల వైఖరి స్పష్టంగా ఉందని, దానికి ప్రపంచంలో చోటు లేదని మోదీ స్పష్టం చేశారు. గాజా శాంతి ప్రణాళిక ద్వారా శాంతికి మార్గం ఏర్పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇచ్చిందని పునరుద్ఘాటించారు. తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ ఇజ్రాయెల్ చారిత్రక గడ్డపై అడుగుపెట్టడం గర్వంగా, భావోద్వేగంగా ఉందని మోదీ అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ 'క్నెస్సెట్'లో ప్రసంగించే అవకాశం కల్పించినందుకు, స్పీకర్ మెడల్‌తో సత్కరించినందుకు నెతన్యాహుకు, ఇక్కడి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.హోలోకాస్ట్ మృతులకు నివాఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా గురువారం ప్రధాని మోదీ హోలోకాస్ట్ మెమోరియల్ యాద్ వషెమ్‌ను సందర్శించారు. హోలో కాస్ట్ మృతులకు ప్రధాని మోదీ నివాళులర్పించారు. 2017లోనూ యాద్ వషెమ్ ను మోదీ సందర్శించారు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో హోలోకాస్ట్‌లో 60 లక్షల మంది యూదులను హిట్లర్ పొట్టనపెట్టుకున్న సంగతి తెలిసిందే. యూదులను సామూహికంగా హత్య చేయడాన్ని 'హోలోకాస్ట్' అని పిలుస్తారు. హీబ్రూ భాషలో దీనిని 'షోవా' అంటారు.. దీని అర్థం 'పెద్ద విపత్తు' నిన్న(బుధవారం). టెల్ అవీవ్లోని బెన్ గురియన్ విమానాశ్రయంలో నెతన్యాహు తన భార్యతో కలిసి మోదీకి స్వాగతం పలికారమోదీ పర్యటన అద్భుతం: నెతన్యాహు ప్రశంసలభారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన చిన్నదే అయినప్పటికీ, ఫల వంతమైందని, హృదయాలను కదిలించిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యా హు అన్నారు. గురువారం జెరూసలేంలో ఇరు నేతల మధ్య చర్చల అనంతరం ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఇది ఒక అద్భుతమైన పర్యటన. నిన్న ఇజ్రాయెల్ పార్లమెంట్ 'నెస్సె ట్'లో మోదీ చేసిన ప్రసంగం అందరి కళ్లను చెమర్చేలా చేసింది' అని నెతన్యాహు ప్రశంసించారుఇరు దేశాల్లోని ప్రతిభావంతుల మధ్య సహకారం గురించి చర్చించామని, వాటిని నిర్దిష్ట ప్రణాళికలుగా మారుస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా భారత్‌లో ప్రభుత్వ స్థాయి సమావేశం నిర్వహిం చాలని నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు. ఇది ఇరు దేశాల మధ్య సంబంధాల ను మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారుమోదీ నాయకత్వం లోని భారత ప్రభుత్వం చాలా సమర్థవంతంగా పనిచేస్తోందని నెతన్యాహు కితాబి చ్చారు. 'ఆవిష్కరణలను అందిపుచ్చుకున్న వారికే భవిష్యత్తు ఉంటుంది. భారత్, ఇజ్రాయెల్ గర్వించదగిన ప్రాచీన నాగరికతలు. భవిష్యత్తును అందిపుచ్చుకోవడానికి మేం నిశ్చయించుకున్నాం. కలిసికట్టుగా మరింత అభివృద్ధి సాధించగలం' అని అన్నారు.

# రాష్ట్రంలో వంద తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు

అందిపుచ్చుకునేలా మన సన్నద్ధత ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారసాంకేతిక విద్యా విధానంలో అందుకు అనుగుణమైన మార్పులను తీసుకురావాలన్నారు. 2026-విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అమలు చేయాలన్నారు. బ్రేక్ ఫాస్ట్ అందజేతకు సంబంధించి అధికారులు, హరేకృష్ణమిషన్ ప్రతినిధులకు సీఎం పలు సూచనలు చేశారు. బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు ప్రతి విద్యార్థికి పాలు అందజేయాలని.. ఇందుకు విజయా డెయిరీ నుంచి పాలను సేకరించాలని సీఎం ఆదేశించారు.విద్యార్థులకు ఎన్ని క్యాలరీలు అందజేస్తున్నామనేది తెలుసుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, పుస్తకాలతో పాటు ఈ ఏడాది నుంచి కిట్ అందజేయాలని అందులో స్కూల్ బ్యాగ్, పెన్నులు, పెన్సిళ్లు, షార్పనర్లు, రంగుల పెన్సిళ్లు, జామెట్రీ బాక్సులు, డిక్షనరీ, బూట్లు, సాక్సులు ఉండాలని సీఎం తెలిపారు. ఇందుకు సంబంధించిన మొత్తాన్ని బడ్జెట్‌లో పొందుపర్చేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారుసీఎంకు తెలంగాణ విద్యా విధానం నివేదిక అందజేసిన కమిషన్ తెలంగాణ విద్యా విధానంపై తాము రూపొందించిన నివేదికను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు అందజేశారు. అమెరికా, వియత్నాం, మలేసియా దేశాల్లో స్వయంగా పర్యటించడంతో పాటు వివిధ దేశాలు, పలు రాష్ట్రాల్లోని అత్యుత్తమ విధానాలను పరిశీలించి నివేదిక రూపొందించినట్లు విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులు సీఎంకు తెలియజేశారు.నివేదికలోని ఒక్కో అంశంపై చైర్మన్ మురళి సుదీర్ఘంగా వివరించారు. సావధానంగా ఆలకించిన సీఎం ఆయా అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ పలు సూచనలు చేశారు. అనంతరం నివేదికలో చట్టబద్ధత కల్పించాల్సిన అంశాలు.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేయదగిన అంశాలపై నివేదిక రూపొందించే బాధ్యతను ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు నేతృత్వంలోని కమిటీకి ముఖ్యమంత్రి అప్పగించారుఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శిగా యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ దేవసేన, ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య, విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికొలస్, సమగ్ర శిక్ష నోడల్ ఆఫీసర్, డి.నాగరాజు, ఉస్మానియా విశ్వ విద్యాలయం వీసీ ప్రొఫెసర్ మొలుగారం కుమార్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పీ.ఎల్.విశ్వేశ్వరరావు, డాక్టర్ చారకొండ వెంకటేష్, జ్యోత్స్న శివారెడ్డి, ప్రొఫెసర్ పద్మ జా షా, కార్తీక్ సుబ్రహ్మణ్యన్, వీర వాసవి, డాక్టర్ జెన్నత్ఫర్ అజ్మీ సయ్యద్, డాక్టర్ ఎన్.వెంకటేష్, షేక్ జావేద్ అఫ్రోజ్, డాక్టర్ జే.స్వప్న తదితరులు పాల్గొన్నారు. పాలిటెక్నిక్, ఏటీసీల్లో ఏఐ ఆధారిత కోర్సులు ప్రారంభించాలి పాలిటెక్నిక్ కళాశాలలు, ఏటీసీల్లో ఏఐ ఆధారిత కోర్సులు వెంటనే ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కాలం చెల్లిన కోర్సులను తొలగించాలన్నారు. పాలిటెక్నిక్, ఏటీసీల్లో కోర్సులు పూర్తి చేసిన వారికి వెంటనే వివిధ పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు లభించేలా చూడాలన్నారు. రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాలకు నిధులు కేటాయిస్తామని, ఇప్పటికే ఉస్మానియా యూనివర్సి టీకి రూ.1,000 కోట్లు కేటాయించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారుమిగతా యూనివర్సిటీలకు ఎంత నిధులు అవసరమనే దానిపై నివేదిక సమర్పించాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డిని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు సం బంధించి తెలంగాణ ప్రైవేటు పాఠశాలల ఫీజు రెగ్యులటరీ మానిటరింగ్ కమిషన్ తమ నివేదికలోని అంశాలను సీఎం రేవంత్ రెడ్డి ఎదుట ఉంచింది. వివిధ రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధానాలు, తెలంగాణలో తీసుకోవాల్సిన అంశాలను వివ రించారుసావధానంగా విన్న సీఎం రేవం త్ రెడ్డి జిల్లా స్థాయిలో కలెక్టర్, డీఈవోల నేతృత్వంలో పాఠశాలలను పరిశీలించి ఫీజుల నిర్ణయంపై నివేదిక సమర్పించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో రిటైర్డ్ జడ్జి లేదా రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ స్థాయిలోని కమిటీ తుది కమిటీగా ఉండి నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. అలాగే ఫీజు నియం త్రణకు సంబంధించి విద్యార్థుల తల్లిదండ్రులు, మేధావులు, సామాజికవేత్తల అభిప్రాయ సేకరణకు ముసాయిదాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని సీఎం రేవం త్ రెడ్డి సూచించారు.సమగ్ర విద్యాపాలసీని సీఎంకు అందజేశాం: ఆకునూరి మురళి ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు రూపొదించిన సమగ్ర విద్యా పాలసీని సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్ర వ్యాప్తంగా 305 పాఠశాలలను సందర్శించి నివేదిక రూపొందించినట్లు గురువారం ఆయన మీడియాకు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లతో 46 స మావేశాలు నిర్వహిచినట్లు చెప్పారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పెట్టాలని ప్రభుత్వానికి సిఫారస్ చేశామని కమిషన్ చైర్మన్ మురళి తెలిపారు. విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని నివేదికను రూపొందించామన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులపై ప్రభుత్వానికి కొన్ని సిఫార్సులు చేశామన్నారు.

# మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం

చర్ల, ఫిబ్రవరి: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలో గురువారం భద్రతా బలగాలు మావోయిస్టులకు చెందిన భారీ డంపును గుర్తించి స్వాధీనం చేసుకున్నాయి. కుమురాడి కొండల్లో మావోయిస్టుల స్థావరం నుంచి భారీ మొత్తంలో పేలుడు పదార్థాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఐటీబీపీ (ఇండో టి బోర్డర్ పోలీస్) 53 బెటాలియన్,

సీఓబీ మండోరా బలగాలు ఏరియా డామినేషన్స్‌లో భాగంగా పెట్రోలింగ్ నిర్వహించారు. దంతేవాడ జిల్లాలో మావోయిస్టుల కుట్రను భద్రత బలగాలు భగ్నం చేశాయి. బర్సూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తోడ్మా, తులార్ గుహ గ్రామాల సమీపంలోని కొండల్లో మావోయిస్టులు ఏర్పాటు చేసిన రెండు 5 కిలోల బరువు ఉన్న రెండు ఐఈడీ లను గుర్తించి, పేల్చి వేసింది.

# పేదలపై ప్రతాపం..పెద్దలపై ప్రేమా?

మొదటి పేజి తరువాయి

మేము ఉన్నామని ఆయన భరోసానిచ్చారు. ఈ పర్యటనలో కేటీఆర్ వెంట మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యే, సండ్ర వెంకట వీరయ్య, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# దేవాదులకు నిధులొచ్చేనా?

మొదటి పేజి తరువాయి

సమస్యలు, సాంకేతిక ఇబ్బందులు, కాంట్రాక్టు మార్పు లు, నిధుల కొరత వంటి కారణాలతో జా ప్యం చోటుచేసుకుంటోంది.ప్రాజెక్ట్ ప్రారంభమై దాదాపు రెండున్నర దశాబ్దాలు గుడు స్తుంది. అయినా ఈ ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదు. దీంతో నిర్మాణ వ్యయం, విద్యుత్ వినియోగ ఖర్చులు, భూసేకరణ భారం వంటివి ప్రభుత్వంపై ఆర్థిక ఒత్తిడిని పెంచుతున్నాయి. ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం కారణంగా అంచనాలు కూడా అదే స్థాయి లో పెరుగుతున్నాయని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారీగా పెరిగిన వ్యయంరూ.6,016 కోట్లతో ప్రారంభమైన దేవాదుల ప్రాజెక్టు అంచనాలు ఇప్పుడు రూ.18, 500 కోట్లకు చేరాయి. ఆలస్యం కారణంగా నిర్మాణ వ్యయం, భూసేకరణ ఖర్చులు పెరగడం వల్లే ఈ భారీ పెరుగుదల చోటుచేసు కుంది. నిధులు విడుదల కాకపోతే ఖర్చులు మరింత పెరిగే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రాజెక్టు పూర్తుతై 6.21 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. ఇప్పటివరకు కేవలం సమీప ప్రాంతాలకే నీరు అందుతోంది. మిగిలిన ప్రాంతాల రైతులు దేవాదుల పూర్తి కోసం ఎన్నేళ్లుగా ఎదురుచూస్తున్నారు.దేవాదుల ప్రాజెక్టు పూర్తి కోసం ఈ బడ్జెట్ కీలకం కానుంది. ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవసరమైన నిధులను ఈ బడ్జెట్‌లో కేటాయిస్తే ప్రాజెక్టు పూర్తి కావడానికి మార్గం సుగమం అవుతుం ది. ఈ నేపథ్యంలో పులతో సరిపెడతారా? అన్నదే ప్రధాన ప్రశ్న గా మారింది. ప్రాజెక్ట్ పూర్తికి అవసరమైన మొత్తాన్ని ఒకేసారి విడుదల చేస్తేనే పనులు వేగం పుంజుకుంటాయని ఇంజినీరింగ్ వర్గా లు సూచిస్తున్నాయిప్రాజెక్టు పూర్తికి ఇంకా రూ. 4,312 కోట్లుదాదాపు 25 ఏళ్లుగా కొనసాగుతున్న దేవాదుల ఎత్తిపోతల పథకం పూర్తి అవుతుందా లేదా అన్నది మరోసారి బడ్జెట్‌పైనే ఆధారపడింది. ఇప్పటికే 91శాతం పనులు పూర్తయి చివరి దశలో నిలిచిపోయిన ఈ ప్రాజెక్టుకు మిగిలిన పనులు పూర్తి చేయాలంటే తక్షణమే రూ.4,312 కోట్లు అవసరం.

# న్యాయవ్యవస్థపై ఎన్సీఈఆర్టీ కుట్ర

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26: న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను మంటగలిపేలా పాఠ్యపుస్తకాల్లో అభ్యంతరకర అంశాలను ప్రచురించిన ఎన్సీఈఆర్టీకి సుప్రీంకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ఎనిమిదో తరగతి సామాజిక శాస్త్ర పుస్తకంలో న్యాయవ్యవ స్థలోని అవినీతిపై చేర్చిన అధ్యాయాన్ని తీవ్రం గా ఎ అత్యున్నత న్యాయస్థానం.. ఆ పుస్తకంపై తక్షణ నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది కేవలం పొరపాటు కాదు న్యాయవ్యవస్థను కించపరిచేలా చేసిన ఉద్దేశపూర్వక కుట్ర అని ధర్మాసనం వ్యాఖ్యానిం చిందిబుల్లెట్ తగిలి రక్తం చిందిస్తోంది విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అత్యంత ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు. "ఎన్సీఈఆర్టీ ప్రయోగించిన బుల్లెట్‌తో న్యాయవ్యవస్థ రక్తం చిందిస్తోంది. కోర్టుల విశిష్ట చరిత్రను వివరించాల్సింది పోయి వ్యవస్థను అణచివేసేలా పాఠాలు రాయడం సరికాదు" అని మండిపడ్డారు. యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పట్ల అగౌరవం కలిగించేలా ఈ పాఠ్యాంశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యులెవరో తేలేవరకు ఈ విషయాన్ని వదిలిపెట్టబో మని, జవాబుదారీతనం ఉండాల్సిందేనని స్పష్టం చేశారుకేంద్రం క్షమాపకోర్టు ఆగ్రహాన్ని గమనించిన కేంద్ర ప్రభు త్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బేషరుతుగా క్షమాపణలు కోరారు. ఈ పాఠ్యాంశాన్ని ప్రభుత్వం ఏమాత్రం సమర్థించడం లేదని, పబ్లిక్ నోటీసు ద్వారా క్షమాప ణలు చెబుతామని వెల్లడించారు. వెబ్సైట్ నుంచి కూడా ఆ పాఠాలను తొలగించామని కోర్టుకు వివరించారు.కఠిన చర్యలకు ఆదేశంఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎన్సీఈఆర్టీ డైరెక్టర్, స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీకి కోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. కాగా, సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వీలు ఈ వివాదాన్ని కోర్టు దృష్టి కి తీసుకురావడంతో సుప్రీంకోర్టు దీనిని సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది. ఈ కేసులో తదుపరి పరిణామాలు మార్చి 11న జరిగే విచారణలో వెల్లడికానున్నాయి.

# ప్రారంభమైన రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

న్యూఢిల్లీ: రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియప్రారంభమైంది. మార్చి 16 రాజ్యసభ ఎన్నికలు నిర్వహించనున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. 10 రాష్ట్రాలలో 37 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. మార్చి 5 వరకు నామినేషన్ల(=ఖయిఖ ూఖఎష్ట్రు చీశీఎఱఅఫ్‌ఱశీఅం) దాఖలుకు అవకాశం కల్పించారు. మార్చి 16న ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఫలితాలు వెలువడనున్నాయి. తెలంగాణ నుంచి 2 స్థానాలు ఖాళీ అవుతున్నాయిరాజ్యసభ సీటు కోసం తెలంగాణ కాంగ్రెస్(ంవశ్రీఖఅస్త్రుఖు జశీఅస్త్రతీవం)లో తీవ్రమైన పోటీ నెలకొంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సహా మరికొందరు రాష్ట్ర నేతలు, ఆశావహులు ఢిల్లీ టూర్ లో ఉన్నారు. ఉన్న రెండు పదవులకు బోలెడంత మంది ఆశావహులు తహతహలాడుతున్నారు. అభిషేక్ సింఘ్వీకి మరోసారి కన్ ఫామ్ అన్నట్లుగా పార్టీలో చర్చ జోరందుకుంది. రాజ్యసభ సీటు రేసులో వీహెచ్(ఎ. ఖుఅబఖుత్ష్ట్రు =ఖశీ), జీవన్ రెడ్డి, కేకే ఉన్నారు. తమకు అవకాశం ఇవ్వాలని వేం నరేందర్ రెడ్డి, జెట్టి కుసుమ కుమార్ అధిష్ఠానాన్ని కోరుతున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి(ఔశీతీఎఱఅస్త్ర ూతీవంఱఅవత్ జీుస్త్రస్త్రు =వఎఎ) సైతం ఢిల్లీలోనే ఉన్నారు. రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తాజాగా రాజ్యసభ రేసులోకి చేరారురాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయాలని బీఆర్ఎస్ పారీభావిస్తున్నట్లు తెలుస్తోంది. సరిపడ బలం లేకున్నా విప్ జారీతో రెబల్స్ కి చెక్ పెట్టే ప్లాన్ చేస్తున్నట్లు వర్గాలు ఓట్లు కావాల్సి ఉంటుంది. ప్రస్తుతం బీఆర్ఎస్ కి 34 మంది ఎమ్మెల్యేలే ఉన్నారు. అందులో 10 మంది రెబల్స్ ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ కు రెండో స్థానం దక్కకుండా బీఆర్ఎస్ వ్యూహం వేస్తోంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 66 మంది సభ్యుల బలం ఉంది. సీపీఐ, ఎంఐఎం పార్టీల మద్దతు కలిపితే కాంగ్రెస్ బలం 74కు చేరుతోంది. మిగతా 8 మంది ఓట్ల చుట్టూ ఇప్పుడు రాజకీయం రసవత్తరంగా మారిందని పార్టీల నేతలు చెబుతున్నారు.

# ఈడీ ఎదుట అనిల్ అంబానీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26: మనీలాండరింగ్, బ్యాంకు రుణ మోసాల కేసులో రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీ గురువారం ఢిల్లీలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాల యంలో గురువారం ఉదయం 10.30 గంటలకు హాజరయ్యారు. కాగా బుధవారం ముంబైలోని అనిల్ అంబానీకి చెందిన నివాసం 'అబోడ్'ను ఈడీ జప్తు చేయడం గమనార్హం. ముంబైలోని పాలి హిల్ ప్రాంతంలో ఉన్న 17 అంతస్తుల ఈ భవనం విలువ సుమారు రూ.3,716 కోట్లు ఉంటుందని అంచనాఅనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్‌నకు ప్రమేయం ఉన్న రూ.40 వేల కోట్ల బ్యాంకింగ్, కార్పొరేట్ మోసం కేసులో ఈడీ ఆయనను విచారిస్తోంది. తాజా వాటితో కలిపి ఈ కేసులో అనిల్ అంబానికి చెందిన కంపెనీలు రూ.వేల కోట్ల విలువైన బ్యాంకు రుణ మోసానికి పాల్పడ్డాయనే ఆరోపణలపై ఈడీ కేసు నమోదైందిముంబయి లోని అనిల్ అంబానీ ఇంట్లో, కార్యాలయాల్లో సీబీఐ సోదాలు నిర్వహించింది.

# పాక్ ఊహల్లో బతుకుతున్నట్లుంది

మొదటి పేజి తరువాయి

అంతర్భాగమేనని తేల్చిచెప్పింది. ఈ మేరకు ఐరాస మానవ హక్కుల మండలి సమావేశంలో భారత దౌత్యవేత్త అనుపమాసింగ్ స్పందించారు . "జమ్మూకశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. పాక్ ప్రచారం ఆ వాస్తవాన్ని మార్చలేదు. ఆ దేశం చట్టవిరుద్ధంగా ఆక్రమించిన ప్రాంతాలను ఖాళీ చేయాలి. పాక్ (ఛుచీఱఖుఱఅ) ప్రచారం చేస్తోన్న ఉగ్రవాద భావజాలాన్ని జమ్మూకశ్మీర్ ప్రజలు తిరస్కరిస్తున్నారనడానికి.. సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడ నమోదైన రికార్డు స్థాయి ఓటింగే నిదర్శనం. అక్కడి ప్రజలు అభివృద్ధి, ప్రజాస్వామ్య మార్గంలో ముందుకు వెళ్తున్నారు. గత ఏడాది అక్కడ ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చీనాబ్ రైల్ బ్రిడ్జ్ ప్రారంభమైంది. అది నకిలీదని భావిస్తే.. పాకిస్థాన్ ఊహల్లో బతుకుతున్నట్లే. జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం కేటాయించిన బడ్జెట్.. ఐఎంఎఫ్ నుంచి దాయాది కోరిన బెయిలౌట్ ప్యాకేజీ కంటే రెట్టింపే. అది కూడా వారికి నమ్మశక్యం కాకపోవచ్చు"

జాతీయ దిన పత్రిక

తరంగాలు

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న సర్పంచ్



**ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి 26,( తరంగాలు):** ఇల్లందు మండలం మిట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సేవాలాల్ తండాలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెత్తను తొలగిస్తున్న సర్పంచ్ గుగులోత్ నాగర్జున. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మన ఊరిని మనం పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. అలాగే ప్లాస్టిక్ కవర్లు వాడరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉప సర్పంచ్ తెల్లం రాంబాబు, కార్యదర్శి ఉమాదేవి వార్డు మెంబర్ విజయ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## గ్రామైక్య భవనానికి నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ గోపు సోమయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 26, (తరంగాలు):** మండలంలోని తిడుగు గ్రామంలో శుక్రవారం రోజున గ్రామైక్య మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు స్థానిక సర్పంచ్ గోపు సోమయ్య ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇది ఎంఎన్ఆర్ఇజిఎస్ ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మహిళలకు స్వయం సహాయ సంఘాల అభివృద్ధికి ప్రత్యేక భవనం అవసరమని తెలిపారు. దీనివలన మహిళలందరూ ఒకచోట చేరి తమ సమస్యల పరిష్కారం నకు వేదికగా మారుతుందని గ్రామానికి కూడా ఈ భవనం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుందని అలాగే ఈ భవన నిర్మాణం త్వరితగతినా పూర్తి చేయాలనికాంట్రాక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మనోహర్, మాజీ సర్పంచులు తీగల భాష,చంద భాస్కర్,కొప్పుల లింగన్న,వార్డు సభ్యులు వాసం మల్లికాంబ సోమయ్య,మాదారపు విజయ యాకయ్య,చందరాజు,మాదార పూల,కత్తుల ఐలయ్య,కడారి రాజు,మాదారపు నవీన్,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**హనుమకొండ ప్రతినిధి,ఫిబ్రవరి26, తరంగాలు :** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్లు (సీసీలు) పేద మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధి కి నాణ్యత ప్రమాణాలతో కూడిన సేవలందించుటకు శిక్షణ నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని హన్మకొండ సెర్ప్ - డిఆర్డిఏ ఏపీ డి బొజ్జ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కాజీపేట బాలవికాసభవన్ లో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశానుసారం గత నాలుగు రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సెర్ప్ పనిచేస్తున్న సీసీ లకు బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి అంశాలపైన రిఫ్రెష్మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మహిళా సంక్షేమ ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను నిర్దేశించిన గడువులో పూర్తి చేయుటకు కృషి చేయాలని సీసీలను కోరారు. అర్హత గల సంఘాలన్నింటికీ సకాలంలో రుణాలు ఇప్పించి 100శాతం రికవరీ చేయుటకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం రెండు రోజులపాటు శిక్షణ పూర్తి చేసుకున్న సర్టిఫికెట్ ప్రధానం తో పాటు వాటర్ బాటిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ప్రతినిధి బ్యాంకు లింకేజీ డీపీఎం, దామోదర్, అనిత ఐబీడీపీఎం దయాకర్ ఏపీఎంలు మహేందర్ జయసుధ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సీసీలు గోలి కొమురయ్య లవ కుమార్, రవీందర్ సుజాత సుమలత శోభ శ్యామ్ ఏలియా వీరారెడ్డి విజయలక్ష్మి నాగేష్ ప్రభాకర్ ములుగు జనగాం మహబూబాబాద్ భూపాలపల్లి వరంగల్ హనుమకొండ జిల్లాల సీసీలు బ్యాంకు లింకేజీ విభాగం అడ్మిన్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిలో పౌష్టికాహారం పక్కదారి

**ప్రశ్నించిన విలేకరులపై దురుసు..!**
**తనిఖీకి వచ్చిన అధికారులనే వెనక్కి నెట్టిన అంగన్వాడి టీచర్ భర్త**
**చర్లపాలెంలో కలకలం**





**తొర్రూరు, ఫిబ్రవరి 26, తరంగాలు:** పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందాల్సిన పౌష్టికాహారం అక్రమంగా పక్కదారి పడుతోందన్న ఆరోపణలతో మండలంలోని చర్లపాలెం గ్రామం ఒక్కసారిగా ఉద్రిక్తతకు గురైంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సరఫరా అయ్యే గుడ్లు, పాలు, ఇతర పోషకాహార పదార్థాలు లబ్ధిదారులకు అందకుండా మాయం అవుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం గురించి పలుమార్లు అంగన్వాడి సిబ్బందిని ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానం రాకపోవడంతో వారు పై అధికారులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదుల నేపథ్యంలో గురువారం అధికారులు చర్లపాలెం అంగన్వాడి సెంటర్ (3)కేంద్రాన్ని తనిఖీ చేయడానికి గ్రామానికి చేరుకున్నారు.

### రికార్డులు,నిల్వలు,లబ్ధిదారుల వివరాలు

రికార్డులు, నిల్వలు పరిశీలించేందుకు ప్రయత్నించిన సమయంలో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. అంగన్వాడి టీచర్ చంద్రకళ భర్త రామ్మల్లు అక్కడికి చేరుకుని గ్రామస్తులు, విలేకరులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ దురుసుగా ప్రవర్తించినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ప్రభుత్వ అధికారుల సమక్షంలోనే అనుచిత వ్యాఖ్యలు చేయడం, ప్రశ్నలు అడిగిన వారిని బెదిరించడం వంటి ఘటనలు చోటుచేసుకోవడంతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. గ్రామస్తుల కథనం ప్రకారం, పిల్లలకు ఇవ్వాల్సిన గుడ్లు, పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందడం లేదు. రికార్డుల్లో మాత్రం పంపిణీ చేసినట్లు చూపుతున్నారు. నిజం చెప్పమంటే మాకు తిరుగుదాడి చేస్తున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారుల హక్కుల కోసం ప్రశ్నిస్తే బెదిరింపులు ఎదుర్కోవాల్సి వస్తోందని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీకి వచ్చిన సీడీపీవో, సూపర్వైజర్లను కూడా అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. అధికారుల తనిఖీ ప్రక్రియకు అంతరాయం కలిగించడమే కాకుండా విలేకరులను కూడా అవమానకరంగా మాట్లాడిన ఘటనపై స్థానికంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ పథకాల అమలులో ఇలాంటి జోక్యాలు ఎలా అనుమతిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా, అంగన్వాడి కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లబ్ధిదారులకు చేరాల్సిన ఆహారం ఎక్కడికి మళ్లింది.. రికార్డులు, నిల్వల మధ్య తేడాలు ఎందుకు ఉన్నాయనే అంశాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా అమలు చేస్తున్న మహిళా-శిశు సంక్షేమ పథకాలపై ఇలాంటి ఆరోపణలు రావడం ఆందోళన కలిగించే విషయం కాగా, చర్లపాలెం ఘటనపై జిల్లా స్థాయి విచారణ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొనగా, ప్రజలు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గబోమంటున్నారు.

## ఖేల్ ఇండియా పోటిలలో వైరా మైనారిటీ

# కళాశాల విద్యార్థుల ప్రతిభ

**చెన్నైలో నిర్వహించిన అశ్మిత ఖేలో ఇండియా రగ్బీ పోటీలలో వైరా టీ.జీ.ఎం.ఆర్.ఎస్ జూనియర్ కాలేజీ బాలికల జట్టు కాంస్య పతకం**




**కారేపల్లి టౌన్, న్యూస్ ఫిబ్రవరి 26 ,తరంగాలు న్యూస్:** ఈ నెల 21, 22 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై నగరంలో జవహర్లాల్ నెహ్రూ క్రీడా మైదానం వేదికగా నిర్వహించిన అశ్మిత ఖేలో ఇండియా రగ్బీ లీగ్ పోటీలలో వైరా టీ.జీ.ఎం.ఆర్.ఎస్ డ జూనియర్ కాలేజీ బాలికల-1 జట్టు కాంస్య పతకం సాధించి ప్రతిభ చాటింది.ఈ పోటీలలో మైనారిటీ విభాగం నుంచి కె. సుజాత సబ్ జూనియర్ కెప్టెన్గా జట్టును సమర్థంగా నడిపించారు. జూనియర్ విభాగంలో ఎం. అక్షిత, బి. కరుణ పాల్గొని జట్టు విజయానికి తోడ్పడ్డారు. కఠినమైన పోటీలో ధైర్యంగా ఆడి పతకం సాధించడం విద్యాసంస్థకు గర్వకారణమైంది.ఈ విజయాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాల డి.సావిత్రి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాయిద్ సర్, ఆర్..సి ఎం.జె. అరుణ కుమారి , విజిలెన్స్ అధికారి సీతారాములు , రగ్బీ సంఘం కార్యదర్శి బి.రఘు నాయక్ విద్యార్థినులను అభినందించారు. జట్టుకు శారీరక విద్యా ఉపాధ్యాయురాలు ఎస్. నాగేంద్రమ్మ మేనేజర్గా వ్యవహరించి మార్గదర్శకత్వం అందించారు.అశ్మిత ఖేలో ఇండియా రగ్బీ ఛాంపియన్షిప్లో కాంస్య పతకం గెలుచుకొని తిరిగి వచ్చిన విద్యార్థినులను కారేపల్లి మండల విద్యాధికారి జయరాజు కారేపల్లి ఉప పోలీసు అధికారి గోపి ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి పూలమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. విద్యార్థినుల ఆటతీరు, క్రమశిక్షణ, ప్రతిభను కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ విజయంతో వైరా విద్యాసంస్థ క్రీడారంగంలో మరొక గర్వకారణమైన ఘట్టాన్ని నమోదు చేసుకుంది.

# పసిపాప మృతికి కుల హింస కారణం..?

**నిందితులను వెంటనే అరెస్టు చేయాలి**
**అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలి**
**ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి కఠిన శిక్ష విధించాలి**



**తొర్రూరు ఫిబ్రవరి 26 తరంగాలు**
నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న దారుణ ఘటన కలకలం రేపుతోంది. కులవివక్షతో రెచ్చిపోయిన పెత్తందారుల దాడిలో రెండు నెలల పసిపాప ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఈ ఘటనపై ఖండిస్తూ తొర్రూరులో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి బస్టాండ్ సమీపంలోని హరిపిరాలకు వెళ్లే రహదారి వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ తెలంగాణ రజక వృత్తిదారుల రజక యూత్ అధ్యక్షుడు చింతల రాజు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబాబాద్ జిల్లా రజక వృత్తిదారుల సంఘం కార్యదర్శి పున్నం సారయ్య మాట్లాడుతూ ...ఈ నెల 18న మల్లన్న స్వామి జాతరకు వెళ్లిన కీర్తి కుటుంబంపై అదే గ్రామానికి చెందిన కొందరు పెత్తందారులు విచక్షణారహితంగా దాడి చేశారని ఆరోపించారు. దాడిలో రెండు నెలల శిశువు మృతిచెందగా, గణేష్ తీవ్రంగా గాయపడ్డారని, మహిళలపై అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ ఘటనలో శ్రీనివాస్ రెడ్డి, తుక్కరం రెడ్డి, సర్పంచ్ సతీష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కన్నెరెడ్డి, నరేష్ తదితరులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటివరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించకపోవడం అనుమానాలకు తావిస్తోందని, కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకుని నిందితులపై హత్యా కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి త్వరితగతిన విచారణ పూర్తి చేసి కఠిన శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి పోలీసు రక్షణ కల్పించాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోరూర్ మండల కార్యదర్శి పొడగంటి శేఖర్, చేతివృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్, మడిపెద్ది సమ్మక్క ,వడ్డేపల్లి రామక్క , చింతల ఉమా, మడి పెద్ది రేణుక,మడిపెద్ది మల్లేష్ ,పైండ్ల రాజేష్, చింతల మల్లేష్ ,గొల్లపల్లి వెంకటేష్ , చింతల ఉపేందర్, పోరండ్ల సురేష్ , చింతల మధు, పైండ్ల సోమన్న,పైండ్ల సంపత్ ,మడిపెద్ది కార్తీక్, పైండ్ల వినయ్, ఓరుగంటి ప్రవీణ్ ,మడి పెద్ది ప్రవీణ్, లొంక రాజ్ కుమార్,పైండ్ల సుధాకర్,చింతల నాగన్న,సట్ల శ్రావణ్ ,సట్ల చంటి,చింతల వినయ్, చింతల సోమన్న,పైండ్ల వెంకటయ్య,మరిపెద్ది రాజేష్,ఓరుగంటి కార్తీక్,పోరండ్ల సందీప్,పైండ్ల విజయ్,బిక్షపతి (ప్లంబర్),కొండ్రాతి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా

# ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి26,( తరంగాలు) :** ఇల్లందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా గడ్డం వెంకటేశ్వర్లు (ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శి గా బండి రామారావు( ఐ న్యూస్) ను గురువారం ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన అధ్యక్ష కార్యదర్శులును ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు అబినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగం వేణుగోపాల్, గుడివాడ శ్రీనివాస్, దుద్దుకూరి సుమంత్, మాదాసు నర్సి, కసోజుల రాజు, ఎల్. శ్రీనివాస్, దేవి రెడ్డి సువర్ణపాక శోభన్ బాబు, తంగెళ్ళపల్లి శ్రీనివాస్ చారి, మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యభట్ట కాన్సెప్ట్ స్కూల్ హాస్టల్ విద్యార్థి పై హత్యాయత్నం

**ఫిబ్రవరి 24అర్ధ రాత్రి ఈ ఘాతుకం**
**తల్లిదండ్రులు ప్రశ్నిస్తే సమాధానం చెప్పని యాజమాన్యం**
**ఈ ఘటనపై పోలీస్ స్టేషన్ కు వెళ్లొద్దని తల్లిదండ్రులను బెదిరించిన కరస్పాండెంట్**
**కొత్త బిల్డింగ్ నిర్మాణానికి విద్యార్థిని బలి ఇవ్వాలని కరస్పాండెంట్ ఈ ఘటనకు పాల్పడ్డారని విద్యార్థి తల్లి తండ్రుల ఆరోపణ**
**జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ఆర్యభట్ట ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి స్కూలు మూత వేయాలని డిమాండ్**




**తొర్రూర్ ,ఫిబ్రవరి 26, తరంగాలు:** తొర్రూర్ పట్టణ కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారి పక్కన ఉన్న ఆర్యభట్ట కాన్సెప్ట్ స్కూల్ లో ఫిబ్రవరి 24 అర్ధరాత్రి, స్కూల్ హాస్టల్ లో ఉంటున్న విద్యార్థి, దారావ త్ హర్షవర్ధన్, టీక్యా తండా, పెద్ద వంగర మండలం కు చెందిన ఐదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థి గత మూడు సంవత్సరాలుగా ఆర్యభట్ట స్కూల్లో చదువుతున్నాడు మంగళవారం అర్ధరాత్రి విద్యార్థిని కళ్లకు గంతలు కట్టి నోటిలో గుడ్డలు పెట్టి మెడకు, టవాల్ తో ఉరివేసారని, విద్యార్థి తల్లి అనిత తండ్రి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తోటి విద్యార్థులతో తెలిసిన వెంటనే పాఠశాల కరస్పాండెంట్ మధుకర్ రెడ్డిని నిలదీసి అడిగామని సమాధానం చెప్పకుండా, మమ్ములను పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయవద్దని , బెదిరించాడని ఆందోళన వ్యక్తం చేశారు, నా పిల్లవాడిని చంపడానికి ప్రయత్నం , ఎవరు చేశారని కరస్పాండెంట్, ను నిలదీస్తే సమాధానం చెప్పకుండా, వెళ్లిపోయాడని, తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. కావున దీనంతటికీ ఆర్యభట్ట స్కూల్ కరస్పాండ్ కారణమని, కొత్త బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కు నా కుమారున్ని బలి ఇవ్వాలని ఈ పని చేశాడని, తల్లిదండ్రులు ఆరోపించారు. కావున జిల్లా కలెక్టర్ ఎస్పీ విద్యాశాఖ అధికారి, తక్షణమే స్పందించి నా కుమారుడైన హర్షవర్ధన్ చంపుటకు ప్రయత్నించిన, ఆర్యభట్ట పాఠశాల కరస్పాండెంట్ పై న్యాయ విచారణ చేపట్టి, వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, మాకు న్యాయం చేయాలని బాధిత తల్లిదండ్రులు పేర్కొన్నారు.

# తాత జ్ఞాపకర్థం సేవా మార్గంలో "వేం"మనవళ్లు

**అర్పణపల్లి గ్రామంలో సేవ కార్యక్రమం లో వేం మనవళ్ళు**
**అర్పణపల్లి, కిష్టపురం తండాలో రూ.40 వేల విలువైన బల్లల పంపిణీ**
**వేం పురుషోత్తం రెడ్డి స్మారకార్థం ఆదర్శ కార్యక్రమం**



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి.26, తరంగాలు:** పెద్దల జ్ఞాపకాన్ని కేవలం సంస్మరణలకు పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా నిలబెట్టిన ఒక ఆదర్శ ఘటన అర్పణపల్లి గ్రామంలో వెలుగుచూసింది. గ్రామానికి చెందిన వేం పురుషోత్తం రెడ్డి స్మారకార్థంగా ఆయన మనవళ్లు అర్ణవ్ కృష్ణ రెడ్డి, అవ్యాన్ రెడ్డి కలిసి సుమారు రూ.40 000 విలువైన బల్లలను అర్పణపల్లి గ్రామ స్మశానం వాటికలో మరియు కిష్టపురం తండాలో ఏర్పాటు చేశారు.స్మశాన వాటికలో అవసరాన్ని గుర్తించి...గ్రామ స్మశానం వాటికకు వచ్చే కుటుంబ సభ్యులు, బంధువులు నిలబడి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు విశ్రాంతి తీసుకునేందుకు సరైన సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని కుటుంబ సభ్యులు గమనించారు. ఈ సమస్యకు పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో బల్లలను ఏర్పాటు చేశారు.అలాగే కిష్టపురం తండాలో,గ్రామం పంచాయతీ లో ప్రజలకు ఉపయోగపడేలా బల్లలు అందజేశారు. అక్కడి ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

### తాత చూపిన మార్గం.మనవళ్లలో సేవాభావం

వేం పురుషోత్తం రెడ్డి గ్రామంలో సామాజిక సేవ, అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతుగా నిలిచిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. గ్రామాభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం పట్ల ఎప్పుడూ చొరవ చూపేవారని గ్రామ పెద్దలు గుర్తుచేశారు.ఆయన స్ఫూర్తితోనే మనవళ్లు అర్ణవ్ కృష్ణ రెడ్డి, అవ్యాన్ రెడ్డి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారని కుటుంబ సభ్యులు తెలిపారు. "పెద్దల జ్ఞాపకం నిలిచిపోవాలంటే సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలి" అన్న ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహించామని వారు పేర్కొన్నారు.గ్రామ ప్రజల ప్రశంసలు బల్లల పంపిణీ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాలు పాలుగోన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, "వేం మనవళ్లు "సేవా కార్యక్రమాల్లో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు.స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన బల్లలు సందర్శకులకు సౌకర్యాన్ని కల్పించనున్నాయి. అర్పణపల్లి గ్రామం,కిష్టపురం తండా ప్రజలు కూడా ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

### వేం మనవాళ్ళు ఆదర్శం

ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులు ఒక స్పష్టమైన సందేశం అందించారు -- పెద్దల జ్ఞాపకార్థం చేసే సేవలు సమాజానికి ఉపయోగపడేలా ఉంటేనే ఆ జ్ఞాపకం చిరస్థాయిగా నిలుస్తుంది. 40 వేల విలువైన బల్లల పంపిణీ ద్వారా అర్పణపల్లి గ్రామంలో ఒక మంచి ఆలోచనకు శ్రీకారం చుట్టిన ఈ చిన్నారులు అందరికీ ఆదర్శంగా నిలిచారు.తాత జ్ఞాపకం... సేవగా మారిన సందర్భంఅర్పణపల్లి గ్రామంలో జరిగిన ఈ సేవా కార్యక్రమం కుటుంబ బంధాలు, సంస్కారం, సామాజిక బాధ్యతలను ప్రతిబింబిస్తూ మండల స్థాయి లో ప్రశంసలు అందుకుట్టనారు.

# లయన్స్ క్లబ్ సేవలు మరువలేని



**జఫర్గఢ్ ప్రతినిధి, ఫిబ్రవరి 26,(తరంగాలు):** జఫర్గడ్ లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు మరువలేని అనితిడుగు సర్పంచి గోపు సోమయ్య,సాగరం సర్పంచ్ తాటికాయల మమత అన్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జఫర్గడ్ ఆధ్వర్యంలో జఫర్గడ్ మండల్ లోని గ్రామ గ్రామాన దుప్పట్ల పంపిణీ లో భాగంగా సాగరం ,తిడుగు గ్రామ పంచాయితీ ల లోని సిబ్బందికి దుప్పట్ల పంపిణీ , అదేవిధంగా అంగవైకల్యము కలిగినవారికి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పూర్ణచందర్ కార్యక్రమాలు చేయడం జరిగింది అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో లైన్స్ క్లబ్ ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టి మునుముందు ముందుకు వెళ్లాలని అన్నారు.నూతనంగా ఏర్పడిన జఫర్గడ్ లయన్స్ క్లబ్ అనాతి కాలంలోనే మండలంలోని అన్ని గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలోలయన్స్ క్లబ్ సెక్రటరీ యుగంధర్, క్లబ్ సభ్యులు రేవూరి రమేష్, మాద శ్రీధర్ లు,శ్రవణ్ కుమార్, సోమేశ్వర్,ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శాశ్వత నీటి పరిష్కారం చేసిన మహమ్మద్ కరీం



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 26,(తరంగాలు):** మండల కేంద్రం లోని వడ్డేగూడెం ఎస్సీ కాలనీలో గత 2నెలల క్రితం 12వ వార్డ్ మెంబెర్ తాటికాయల రాజేందర్ వార్డులో వాటర్ సమస్య వుంది ని సహకారం కావాలి అని కోరగా వెంటనే స్పందించి మొహమ్మద్ కరీం వెంటనే పైపలైన్ వేయడం జరిగింది.అలాగే 11వ వార్డులో వాటర్ పైపలైన్ సమస్య వుంది అన్న అని 11వార్డ్ మెంబెర్ తాటికాయల కిరణ్ మొహమ్మద్ కరీంని కోరగా వారు మానవత్వం తో వెంటనే స్పందించి 250పిట్స్ రూ. 40,000 నలభై వెయ్యిలా రూపాయలతో తన సొంత ఖర్చులతో పైపలైన్ వేసి దాహం తీర్చారు వారిని కాలనీ వాసులు ఘనంగా కృతజ్ఞతలతో ఘనంగా సన్మానిచడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుల్ల మోహనరావు, బండి నర్సయ్య,టీ.యాకయ్య, టీ. నర్సయ్య,మారాపెల్లి బాబు,టీ. ఎల్లయ్య,టీ. రాజు,టీ.హరికృష్ణ,సి హెచ్. ఎల్లయ్య,మేస్త్రి యాకయ్య,సహారాజ్,టీ.శివ,టీ.సురేష్,టీవరుణ్,టీనాగరాజు,టీ రామకృష్ణ, మొహమ్మద్ ముజ్జు,మొహమ్మద్హబీబ్ఖాన్,మొహమ్మద్అజీమ్, ఎ 1 మొహమ్మద్,ఫయాజ్ మొహమ్మద్, సమీర్,షేక్ సమీర్,మొహమ్మద్ అజ్జు, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను ను వెంటనే విడుదల చేయాలి



**మహబూబాబాద్ప్రతినిధి, ఫిబ్రవరి.26,తరంగాలు:** యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్య వెంకటేష్ నాయక్ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ మాట్లాడుతూ,యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేయడం బాధాకరం. ఢిల్లీలో జరిగిన ఏఐ సమ్మిట్‌లో నిరసన తెలిపినందుకు అరెస్టు చేశారు. ఉదయ్ భాను చిబ్‌తో పాటు మరో 7 మందిని అరెస్టు చేసి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం దుర్మార్గమని తెలిపారు.యువజన కాంగ్రెస్ ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అని తెలిపారు.శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, ఈ అరెస్టు రాజ్యాంగ విరుద్ధమని సురేష్ నాయక్ పేర్కొన్నారు. ఉదయ్ భాను చిబ్‌ను వెంటనే విడుదల చేయాలని యూత్ తరుపున డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యం ఖుని చేస్తూ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ప్రజల పక్షాన మాట్లాడే కాంగ్రెస్ నాయకులపై క్రిమినల్ కేసులో పెట్టి ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్న బిజెపికి భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతామని తెలిపారు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను పీకే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు అనంతరం యూత్ కాంగ్రెస్ తరపున మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన కౌన్సిలర్లకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి అంబాల శివకుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బుడగ వెంకటేశ్వర్లు,జరుపుల విజయకుమార్, టౌన్ అధ్యక్షులు గాడి పెల్లి చరణ్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టం రాము, ఉబ్బేపల్లి శ్రావణ్, ఆవుల సురేష్ యాదవ్,ధార రాజేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గండు కార్తీక్ గౌడ్,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఖాజా బాషా, కో కన్వీనర్ రాజేష్ నాయక్, దంతాలపల్లి మండల అధ్యక్షులు సంపేట సురేష్, గౌడ్ కేసముద్రం మండల అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్,కేసముద్రం నాయకులు ఎండి రియాజ్, అంబాల ప్రవీణ్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు సోషల్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
శుక్రవారం గురువారం 27ఫిబ్రవరి,2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## ప్రీ ప్రైమరీ డిజిటల్ ఉపకరణాల ప్రారంభం



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, ఫిబ్రవరి. 26, తరంగాలు:**కేసముద్రం మండలంలోని పిక్లాతండ శివారు బోడ గుట్ట తండా లో పూర్వ ప్రాథమిక విద్య తరగతుల కోసం ప్రభుత్వం పంపిణీ చేసిన డిజిటల్ ఉపకరణాలను గ్రామ సర్పంచ్ శ్రీమతి ఝాన్సీ నరేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రీ ప్రైమరీ తరగతుల కోసం వచ్చిన మంచి ఉపకరణాలను ఉపయోగించుకొని విద్యాభివృద్ధికి దోహదపడాలని అన్నారు . పూర్వ ప్రాథమిక పాఠశాల బోడగుట్ట తండా కు మంజూరు అయి నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. పాఠశాలకు వచ్చిన రకరకాల టిఎల్ఎం, రంగురంగులతో కూడిన చిత్రాలు, పిల్లలను ఆకర్షించే విధంగా ఉన్న బోర్డులు, ఆట వస్తువులు, కుర్చీలు, అద్దాలు ప్లేవే మెథడ్ లో ఉపయోగించే వస్తువులు, డిజిటల్ ఉపకరణాలు పిల్లలకు బాగా ఉపయోగపడతాయి అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డివి రమణ, ఉపాధ్యాయుడు గనే యాదగిరి, ప్రీ ప్రైమరీ టీచర్ గుగులోతు మైబు, గుగులోతు శిరీష, అంగన్వాడి టీచర్ గుగులోతునిల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం నూతన కలెక్టర్‌గా అంకిత్ ఐఏఎస్ బాధ్యతలు స్వీకరణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26,తరంగాలు న్యూస్ :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా అంకిత్, ఐఏఎస్ గురువారం సాయంత్రం 6:19 గంటలకు ఐడీఓసి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో తొలి సంతకం చేసి అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సౌథర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సిఎండి జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ మరియు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణుగోపాల్ కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు హాజరై అభినందనలు తెలియజేశారు. కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పారదర్శక, ప్రజాహిత పరిపాలన అందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. భద్రాచలం పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించగా, జిల్లాకు విచ్చేసిన సందర్భంగా సింగరేణి గెస్ట్ హౌస్ వద్ద ఆర్డీవో మధు స్వాగతం పలికారు.

### తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం

## క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



జిల్లా యువజన మరియు క్రీడల అధికారి టి.సునీల్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26,తరంగాలు న్యూస్ :**తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను డైరీ ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి టి. సునీల్ రెడ్డి హాజరై క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగుల ఐక్యత మరియు సేవా స్ఫూర్తి సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలను సమర్థంగా అమలు చేయడంలో నాన్ గెజిటెడ్ అధికారుల పాత్ర కీలకమని ఆయన అన్నారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ మరియు పరస్పర సహకారం కోసం సంఘం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగమణి , లింగంపల్లి గంగన్న కె. చందనా గారు, శైలజ , కె. వెంకన్న బి. రామ్‌దాస్ పి. బాబు ఆంజనేయులు ,కె విజయ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. సంఘం నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## పాలకమండలి నిత్యం

# ప్రజాసేవలో ఉండాలి

### మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, ఫిబ్రవరి.26, తరంగాలు** :కేసముద్రం మున్సిపల్ తొలి చైర్పర్సన్ గా గురువారం బానోత్ సునీత వెంకన్న పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వైస్ చైర్ పర్సన్ గా డాక్టర్ అల్లం రమ- నాగేశ్వరరావు తో పాటు 14 మంది వార్డు కౌన్సిలర్లుగా పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి ఇచ్చిన పదవులను బాధ్యతాయుతంగా నిర్వహించుకుంటూ పాలకమండలి బాధ్యులు నిత్యం ప్రజా సేవలోప్రజల మధ్యలో ఉంటూ కష్టాల్లో అండగా ఉండి అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ కౌన్సిలర్లకు అభినందనలు తెలిపి అందరూ సమన్వయంతో పనిచేసే నూతన మున్సిపాలిటీ కేసముద్రాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలన్నారు. ఈ మేరకు కేసముద్రం మున్సిపాలిటీకి తొలి చైర్పర్సన్ గా బానోత్ సునీత వెంకన్న బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ చైర్ పర్సన్ గా అవ్వడం చాలా గర్వంగా ఉందని ప్రజల సమస్యను పరిష్కరించడానికి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి నూతనంగా ఏర్పడిన కేసముద్రం పట్టణాన్ని స్థానిక ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, సీఎం సలహాదారులు వేం





**కేసముద్రం మున్సిపల్ తొలి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సునీత వెంకన్న**

నరేందర్ రెడ్డి కృషితో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా పాలన ప్రతినిధిగా నిత్యం ప్రజాసేవలో ఉంటూ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, పరిశుభ్రమైన పట్టణంగా, పచ్చని ఆహ్లాదకరమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి పాలకమండలి సహకారంతో పట్టణాన్ని ఆదర్శంగా తీసుకునే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు , గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యూత్ కాంగ్రెస్ బాధ్యులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన -సర్పంచ్ వెంకటయ్య

**జఫర్గడ్ ప్రతినిధి ఫిబ్రవరి 26 తరంగాలు** మండలంలోని రఘునాథపల్లి గ్రామంలో శుక్రవారం రోజున గ్రామ ఐక్య మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు స్థానిక సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇది ఎంఎన్ఆర్ఇజిఎస్ ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మహిళలకు స్వయం సహాయ సంఘాల అభివృద్ధికి ప్రత్యేక భవనం అవసరమని తెలిపారు. దీనివలన మహిళలందరూ ఒకచోట చేరి తమ సమస్యల



పరిష్కారం నకు వేదికగా మారుతుందని గ్రామానికి కూడా ఈ భవనం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుందని అలాగే ఈ భవన నిర్మాణం త్వరితగతినా పూర్తి చేయాలనికాంట్రాక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుధీర్ రెడ్డి, వార్డు సభ్యులు రెడ్డి మల్ల జ్యోతి , ఎడ్ల గణేష్ , టేకుమట్ల రాముడు , తాటికాయల దివ్య , ఎడ్ల రామచందర్ , నూతన గంటి ఎల్లమ్మ , భోగం అరుణ , బొమ్మనేని రాజిరెడ్డి , అన్నెపు సంధ్యారాణి , అలాగే మహిళా సంఘాలు వి ఓ ఎ గోపు అరుణ సి ఎ , దుప్పెల్లి సునీత సి ఎ, గ్రామస్థాయి అధికారులు, గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలు,పెద్దలు పాల్గొనడం జరిగింది. గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

### మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా

## డాక్టర్ స్నేహ శబరిష్



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి.26,తరంగాలు:**మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ గా డాక్టర్ స్నేహ శబరిష్, పదవి బాధ్యతలు స్వీకరించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు క్రిష్ణవేణి,గణేష్, జిల్లా అధికారులు పూల మొక్కలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

### పోగులకొండ వేణు ను పరామర్శించిన

## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, ఫిబ్రవరి 26,తరంగాలు :**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుంన్నాడు. విషయం తెలుసుకున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పోగులకొండ వేణు ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మండల పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, ఎండీ అక్బర్, ఎనగందుల యాదగిరి, బల్లెం యాదగిరి, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, ఐత జంపి, ఉబ్బని కిషోర్, మహేందర్, ఐత సతీష్ తదితరులు పాల్గొన్నారు.